nipuna
Every Wednesday Free Supplement
05.
12 మార్చి 2025
పేజీలు 8

### వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్

వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్ (WGS 2025)కు సంబంధించి 12వ సమావేశం దుబాయ్‌లో ఫిబ్రవరి 11 నుంచి 13 వరకు నిర్వహించారు. గ్లోబల్ గవర్నెన్స్‌కు సంబంధించిన సమస్యలను చర్చించేందుకు వివిధ దేశాల ప్రభుత్వాలు, వ్యాపార కార్యనిర్వాహకులు, ఆలోచనాపరులను ఒక చోట చేర్చడం ఈ సమ్మిట్ ఉద్దేశం. యూఏఈ క్యాబినెట్ వ్యవహారాల మంత్రి, ప్రపంచ ప్రభుత్వాల సమ్మిట్ చైర్మన్ మహ్మద్ అబ్దుల్లా అల్ గెర్గావి ఈ సమ్మిట్‌ను నిర్వహించారు. ఏఐ ప్రభావం, వాతావరణ మార్పు, ప్రపంచ ఆర్థిక సవాళ్లు, విద్య, ప్రపంచ వాణిజ్యంలో అభివృద్ధి చెందుతున్న ధోరణుల గురించి చర్చించారు. వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్ 2013 నుంచి ఏటా దుబాయ్‌లో జరుగుతుంది.

# ఇంటర్.. ఐఐఎంల్లోకి ఎంటర్

## ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లలో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు

**మేనేజ్‌మెంట్ కోర్సులనగానే మొదట గుర్తుకు వచ్చేది ఐఐఎంలు. ఐఐఎంలు ప్రసిద్ధి చెందిన విద్యాసంస్థలు. వాటికంటూ ప్రత్యేక గుర్తింపు ఉంది. వీటిలో ఒకప్పుడు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తరువాత CAT ఎంట్రన్స్ పరీక్ష ద్వారా సీట్లు పొందేవారు. కానీ 2011లో ఐఐఎం ఇండోర్ ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. అప్పటి నుంచి ఇంటర్ తర్వాత ఐఐఎంలో చేరే అవకాశం లభించింది. కొంత కాలం ఇండోర్ మాత్రమే ఈ ప్రోగ్రామ్‌ని అందించింది. ఇతర ఐఐఎంలు కూడా ఐఐఎం ఇండోర్‌ని అనుసరించాయి. ఐఐఎం రోహతక్, జమ్మూ, బోధ్‌గయ ఈ ప్రోగ్రామ్స్‌ని ప్రారంభించాయి. ఇటీవల ఐఐఎం బెంగళూరు ఆన్‌లైన్‌లో బ్యాచిలర్స్ ప్రోగ్రామ్‌ని ప్రారంభించింది.**



- ఐఐఎంలు ఆఫర్ చేసే ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ ప్రోగ్రామ్‌లు సాధారణంగా ఐదు సంవత్సరాలు ఉంటాయి. అండర్ గ్రాడ్యుయేట్ సబ్జెక్టులతో ఎంబీఏ సిలబస్‌ను కలుపుతారు. కొన్ని కాలేజీలు మొదటి మూడు సంవత్సరాల తరువాత ఎగ్జిట్ ఆప్షన్‌ను ఇస్తున్నాయి. మూడు సంవత్సరాలు పూర్తి చేసి ఎగ్జిట్ అయిన వారికి బ్యాచిలర్ డిగ్రీని అందిస్తున్నాయి. మూడు సంవత్సరాలు తగిన మార్కులతో పూర్తి చేసిన వారికి మరో రెండు సంవత్సరాలు చదివే అవకాశం ఇస్తూ చదువు పూర్తయిన తరువాత ఎంబీఏ పట్టా ఇస్తారు.
- విద్యార్థులు మేనేజ్‌మెంట్, లీడర్‌షిప్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ రంగాల్లో శిక్షణ పొందుతారు. అలాగే ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్టుల్లో పాల్గొంటారు. ఈ ఇంటిగ్రేటెడ్ విధానం మొదటి నుంచే వ్యాపారంలో అవగాహన పొందడానికి విద్యార్థులకు సహాయపడుతుంది. తద్వారా ఉద్యోగ మార్కెట్లో పోటీదారులుగా నిలబడటానికి వారికి అవకాశాన్ని అందిస్తుంది.
- మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే రిటన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ , రైటింగ్ ఎబిలిటీ టెస్ట్, మైక్రో ప్రజంటేషన్స్ వంటి వాటికి కూడా ఆ కాలేజీ అడ్మిషన్ ప్రాసెస్‌ని బట్టి అటెండ్ అవ్వాలి.

**ఇంటిగ్రేటెడ్ MBA ప్రోగ్రామ్‌ల లాభ/నష్టాలు**

- ఎర్లీ స్టార్ట్ వల్ల ఎర్లీ స్పెషలైజేషన్ భవిష్యత్తులో మేనేజ్‌మెంట్, ఫ్యామిలీ బిజినెస్ వంటి అవకాశాలు ఇష్టపడే వారికి అండర్ గ్రాడ్యుయేషన్ నుంచే ప్రత్యేకమైన పరిజ్ఞానాన్ని పొందే అవకాశం ఉండటం వల్ల వారికి ఎంతో ఉపయోగపడుతుంది. లీడర్‌షిప్ స్కిల్స్ పెంచుకుంటూ ఇంటర్న్‌షిప్ అవకాశాలతో భవిష్యత్తు అభివృద్ధి చెందుతుంది. సమయాన్ని ఆదా చేయగలుగుతారు. ఈ ప్రోగ్రాముల్లో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ అధ్యయనాలను కలిపి విద్యార్థులు ఐదు సంవత్సరాల్లో MBA పూర్తి చేస్తారు. సాధారణంగా అండర్‌గ్రాడ్యుయేట్, MBAని వేర్వేరు కోర్సులుగా చేసినప్పుడు 6–7 సంవత్సరాల సమయం పడుతుంది.
- సుమారు 25,000 మంది ఐఐఎం ఇండోర్ ఐపీఎం పరీక్ష రాస్తారు. 3 లక్షల మంది CAT రాస్తారు. CAT ద్వారా 21 ఐఐఎంలు ఇతర కాలేజీల్లో ప్రవేశం పొందినా ఐపీఎం విద్యార్థులు 3 సంవత్సరాల ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన తర్వాత CAT వంటి ప్రత్యేక ప్రవేశ పరీక్షల కోసం దరఖాస్తు చేసుకోకుండా నేరుగా MBA డిగ్రీను పొందవచ్చు.
- మొదటి నుంచి క్లారిటీ ఉన్న వారికి ఇది ఉపయోగపడుతుంది. ఆలా లేని వారికి కెరీర్ ఫ్లెక్సిబిలిటీ అవకాశం తక్కువవుతుంది.

**ఐఐఎం ఇండోర్**

- ఐఐఎం ఇండోర్ ఐదేండ్ల ఐపీఎం ప్రోగ్రాం కోసం IPMAT పరీక్షను నిర్వహిస్తుంది. ఈ కోర్సులో ప్రవేశించిన విద్యార్థులకు 3 సంవత్సరాల తర్వాత బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (ఫౌండేషన్ ఆఫ్ మేనేజ్‌మెంట్) డిగ్రీ, ఐదేండ్ల కోర్సు పూర్తి చేసిన తర్వాత మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (MBA) ప్రోగ్రామ్ అందిస్తారు.
- ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినప్పుడు ఫౌండేషన్ స్థాయి నుంచే మేనేజ్‌మెంట్ కాన్సెప్ట్స్ ఉండేలా విద్యార్థులను తయారు చేయాలనే ఆకాంక్షతో దీన్ని మొదలు పెట్టారు.
- విద్యార్థులు మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ఎకనామిక్స్, సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ సబ్జెక్టుల్లో శిక్షణ పొందుతారు. వీటిని కోర్స్‌కి మెయిన్ పిల్లర్స్‌గా భావిస్తారు. వీటితో పాటు లాంగ్వేజ్/ ఆర్ట్స్/ స్పోర్ట్స్, యోగ వంటి వాటిని ఎన్వాన్సర్స్‌గా అందిస్తున్నారు.
- విద్యార్థులకు కో కరిక్యులర్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో పాల్గొనే అవకాశాలున్నాయి. యాక్టివిటీ క్లబ్, ఎంట్రప్రెన్యూర్ సెల్, సోషల్ క్లబ్, అకాడమిక్, స్పోర్ట్స్, మీడియా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ వంటి కమిటీలు, కొన్ని స్పెషల్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ కూడా ఉన్నాయి.
- ఐపీఎం విద్యార్థులకు రెండో సంవత్సరాంతంలో సోషల్ ఇంటర్న్‌షిప్ 6–8 వారాలు చేసే అవకాశాన్ని అందిస్తుంది. ఈ అవకాశం విద్యార్థులకు థింక్ ట్యాంకులు, NGOs, ఇంక్యుబేటర్స్, ఇంపాక్ట్ ఇన్వెస్టింగ్, సస్టెయినబిలిటీ–ఆధారిత సంస్థలు, వివిధ కంపెనీల CSR విభాగాల్లో పలు విభిన్న రోల్స్‌లో అనుభవం పొందే అవకాశమిస్తుంది.
- నాలుగో సంవత్సరంలో సమ్మర్ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంటారు. కన్సల్టింగ్, ఫైనాన్స్, ఐటీ అనలిటిక్స్, సేల్స్, జనరల్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించిన వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.
- 2022–24లో ఎంబీఏ 100% ప్లేస్‌మెంట్స్ జరిగాయి. యావరేజ్ శాలరీ రూ. 25 లక్షలు.
- **అర్హతలు:** 2005, ఆగస్టు 1 తర్వాత పుట్టిన వారు, 2023, 2024 సంవత్సరాల్లో 12వ తరగతి/ HSC పూర్తి చేసిన లేదా 2025 పరీక్షలు రాస్తున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.
- దరఖాస్తు ప్రక్రియలో 10, 12వ తరగతుల మార్కులు పరిగణనలోకి తీసుకుంటారు. మార్క్ షీట్స్ ఉన్న అన్ని సబ్జెక్టులను బట్టి అగ్రిగేట్ మార్క్స్ లెక్క పెట్టాలి. ఫారిన్ అఫిలియేటెడ్ స్కూల్స్‌లో చదివిన వారు తగిన సర్టిఫికెట్లు అందజేయాలి.
- దరఖాస్తుకు చివరితేదీ మార్చి 27. పరీక్ష మే 12న ఉంటుంది.
- అప్లికేషన్ ఫీజు రూ. 4130. వివిధ క్యాటగిరీలకు చెందిన వారు తగిన డాక్యుమెంట్స్ జతచేయాలి. IPM 2025 బ్యాచ్ (డొమస్టిక్ అభ్యర్థులు) కోసం అనుమతించిన ప్రవేశాల సంఖ్య 150.

### ఎంపిక విధానం

- ఆప్టిట్యూడ్ టెస్ట్ (AT) నిర్వహిస్తారు. దీనిలో షార్ట్ లిస్ట్ అయిన వారిని పర్సనల్ ఇంటర్వ్యూ (PI)కి పిలిచి రెండింటిలో కలిపి బెటర్ పెర్ఫామెన్స్ ఉన్న వారిని ఎంపిక చేస్తారు. ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు 65 శాతం, ఇంటర్వ్యూకు 35 శాతం వెయిటేజీ ఉంటుంది.
- The Aptitude Test has 3 Sections, each of test duration 40 minutes. These sections come in a predetermined order. The three are Quantitative Ability (Multiple Choice Question-MCQ), Quantitative Ability (Short Answer Question-SA) and Verbal Ability (Multiple Choice Question-MCQ).
- Each question will carry 4 marks. There will be a negative marking of 1 negative mark for each wrong answer except Quantitative Ability (SA) Section (these questions will not carry any negative marking).
- Students who score at least minimum in all 3 sections will only be called for next round.

**IPMAT and Other Colleges:**

- IPMAT Indore scores are also accepted by other premier institutions. The eligibility criteria of each of the colleges for any specific subjects in the 12th need to be checked. The most important ones are:
  - IIM Amritsar
  - IIM Sirmaur
  - IFMR Krea University
  - Department of Management Studies, NALSAR Hyderabad
  - Nirma University
- Previously, IPMAT Indore scores were required for admissions into IIM Ranchi, and IIFT Kakinada also. The official pages are yet to reflect the latest admission cycle information. TAPMI also uses IPMAT indore scores as one of scores for its selection process.

**ఫీజు**

- ప్రతి అకడమిక్ ఇయర్ మూడు సెమిస్టర్లుగా ఉంటుంది. ఫీజు సెమిస్టర్ ప్రకారం కూడా ఉంటుంది. మొదటి మూడు సంవత్సరాలు సంవత్సరానికి సుమారు రూ. 5 లక్షలు, చివరి రెండు సంవత్సరాలు సంవత్సరానికి రూ. 7 లక్షలు ఉంటుంది. మెస్ ఫీజు రూ. 54,000 ఉంటుంది.
- వెబ్‌సైట్: https://iimidr.ac.in

**ఐఐఎంల దరఖాస్తుల చివరి తేదీలు**

- JIPMAT (బోధగయ, జమ్మూ)– మార్చి 10 (అవగాహన కోసం)
- IPMAT (ఐఐఎం రోహతక్)– ఏప్రిల్ 11

Sirisha Reddy
Director - Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in



### Sightsavers India Fellowship Program 2025-26

**Description:** Sightsavers India Fellowship Program 2025-26 is an opportunity for young ophthalmologists offered by Sightsavers India. The program focuses on identifying and nurturing talented candidates through an innovative course that enhances their perspectives on rural eye health.

**Eligibility:** Open for students hold ing a postgraduate degree (MS) or diploma (DNB/DO) in Ophthalmology from a recognised institute/ university in India. Applicants must possess a strong foundation in clinical ophthalmology and demonstrate a strong commitment to lifelong learning, adaptability, professional ethics, and emotional resilience.

**Prizes & Rewards:** A monthly stipend of up to Rs75,000 and other benefits.

**Last Date to Apply:** 31-03-2025

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/SIFS1

**QRCode:** https://d2w7l1p59qkl0r.cloud front.net/static/images/scho-media/sightsavers-india-fellowship-program-2025-261740984262.png